## క్లుప్తంగా

### దళితబంధు మంజూరుపై ఫిర్యాదు


కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

ధారూరు: దళితబంధు పథకం అనర్హులకు మంజూరు చేయడంపై మండలంలోని మోమిన్‌కుర్దు గ్రామానికి చెందిన దళితులు బుధవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. పేద దళిత కుటుంబాలకు మంజూరు చేయకుండా ఆర్థికంగా బలంగా ఉన్నవారికి ఇచ్చారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ పార్టీలోని అగ్రకులాల వారి చేతిలో దళితబంధు బందీగా మారిందని వారికి ఇష్టం ఉన్నవారికి మంజూరు చేయించారని అగ్రహం వ్యక్తం చేశారు. విచారణ జరిపి అనర్హులను తొలగించి అర్హులైన వారికి దళిత బంధును మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు.

### సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

మోమిన్‌పేట: దివ్యాంగులకు పింఛన్ రూ.3016 నుంచి రూ.4016లకు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ గత ఎన్నికలలో హామీ ఇవ్వకున్న దివ్యాంగులకు పింఛన్ పెంచారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలిచేలా అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

### లక్కీ డ్రాకు విశేష స్పందన


మోమిన్‌పేట బస్టాండులో ఉన్న పెట్టెలో టికెట్లు వేస్తున్న మహిళలు

మోమిన్‌పేట: రాఖీపౌర్ణమి సందర్భంగా బస్సులో ప్రయాణించి టికెట్టు కొనుగోలు చేసిన మహిళలకు బహుమతులు అందజేస్తామని ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించడంతో మహిళల్లో మంచి స్పందన వస్తుంది. రాఖీ పౌర్ణమికి రక్షాబంధన్ కట్టేందుకు అన్నదమ్ముల వద్దకు వెళ్లి వస్తున్న మహిళలు బస్టాండులో పెట్టిన డబ్బాల్లో పేరు, ఫోన్ నంబర్ రాసి వేస్తున్నారు.

### నాణ్యమైన విద్యను అందించాలి

మండల విద్యాధికారి హరిశ్చందర్


వర్క్‌బుక్‌ను పరిశీలిస్తున్న హరిశ్చందర్

దోమ: ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలని మండల విద్యాధికారి హరిశ్చందర్ సూచించారు. బుధవారం మండలంలోని గొడుగోనిపల్లి, మోత్కుర్, ఖమ్మంనాచారం గ్రామాల పాఠశాలలను సందర్శించి హాజరు పట్టిక, విద్యార్థుల వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజనం, రాగిజావను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న తొలిమెట్టుపై విద్యార్థులు శ్రద్ధ చూపి ఉత్తీర్ణత అయ్యే దిశగా సాగాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బ్రాహ్మణుల యజ్ఞోపవీత ధారణ


యజ్ఞోపవీత ధారణ చేస్తున్న బ్రాహ్మణులు

తాండూరు: పట్టణంలోని ఉత్తరాధి మఠంలో బుధవారం యజ్ఞోపవీత ధారణ(శ్రావణి) కార్యక్రమం నిర్వహించారు. ఉత్తరాధి మఠం పీఠాధిపతులు సత్యాత్మతీర్థ స్వామి ఆదేశానుసారం యాజుర్వేద సంప్రదాయం ప్రకారం శ్రావణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మఠం అర్చక నిర్వాహకులు సుధీంద్రచార్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని బ్రాహ్మణ అర్చకులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యజ్ఞోపవీత ధారణ చేశారు.

# రాఖీ పండుగ సందడి


పెద్దేముల్: రక్షాబంధన్ జరుపుకొంటున్న విద్యార్థులు

జిల్లాలో రాఖీ పండుగ సందడి కనిపిస్తోంది. గురువారం రాఖీ పండుగ సందర్భంగా మార్కెట్లలో రాఖీల విక్రయాలు జోరందుకున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండల కేంద్రాల్లో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేశారు. అన్నదమ్ములకు రాఖీలు కట్టడానికి మహిళలు సన్నద్ధమవుతున్నారు. దీంతో మార్కెట్లు రాఖీల కొనుగోళ్లతో కిటకిటలాడాయి. విభిన్న డిజైన్లలో ఉన్న రాఖీలు మార్కెట్‌లోకి వచ్చాయి. బుధవారం పలు పాఠశాలలో రాఖీ సందడి కనిపించింది.

– సాక్షి నెట్‌వర్క్


అక్షర హైస్కూల్‌లో ఒకరికొకరు రాఖీ కట్టుకుంటున్న విద్యార్థులు


ఎట్టంలోని అంబేద్కర్ చౌరస్తాలోని దుకాణంలో రాఖీ సందడి


వికారాబాద్‌లోని దుకాణం వద్ద రాఖీలు కొంటున్న మహిళలు


కుల్కచర్ల: మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు


బొంరాస్‌పేట: రాఖీలు కట్టుకొంటున్న విద్యార్థులు


తాండూరు: రాఖీ వేడుకలు జరుపుకొంటున్న విద్యార్థులు


చిన్నారులకు రాఖీకడుతున్న కౌన్సిలర్ సంగీతాఠాకూర్

### దరఖాస్తులు ఆహ్వానం

పరిగి: మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల, కళాశాలలో ఇంగ్లీష్ బోధించుటకు తాత్కాలిక అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రష్మిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ, బీఈడీ చేసిన వారు 31వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపిక విధానం డెమో ఇంటర్వ్యూ పద్ధతిలో ఉంటుంది. సెప్టెంబర్ 1న ఉ. 8:30ల నుంచి సాయంత్రం వరకు డెమో ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9318135006 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

### పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరణ


సౌండ్ సిస్టంను అందజేస్తున్న కౌన్సిలర్ శంకర్‌నాయక్

కొడంగల్ రూరల్: మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాలకు మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ బుధవారం సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు ఉదయం ప్రార్థనా సమయంలో జాతీయ గీతం, విద్యార్థులకు అవసరమయ్యే విజ్ఞానాన్ని అందించేందుకు మైకు ద్వారా తెలిపేందుకు సౌండ్ సిస్టంను తోడ్పాటు అందిస్తుందన్నారు. పాఠశాలలో నిర్వహించే పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి

జెడ్పీటీసీ మధుకర్

మర్పల్లి: మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ మధుకర్ అన్నారు. బుధవారం మండలంలోని కొంషేట్ పల్లిలో చెరువులో తుమ్మలపల్లి మత్స్యకారుల సంఘం సభ్యులకు మత్స్యశాఖ 1.77 లక్షల చేపపిల్లలను సరఫరా చేసింది. సంఘం సభ్యుల సమక్షంలో మత్స్యశాఖ అధికారులతో కలిసి జెడ్పీటీసీ మధుకర్ చేపపిల్లలను ప్రాజెక్టులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టులో వదిలిన చేపపిల్లలకు సంఘం సభ్యులు సమయపాలన పాటిస్తూ దాణా వేస్తే చేపపిల్లలు త్వరగా ఎదుగుతాయన్నారు. చేపలను విక్రయించుకుని మత్స్యకారులు ఆర్థికంగా స్థిరపడాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, సంఘం సభ్యులు మత్స్యశాఖ అధికారిని ఉన్నారు.


చేపపిల్లలు వదులుతున్న జెడ్పీటీసీ మధుకర్

# మండలం ఏర్పాటు చేయాలని ధర్నా


రోడ్డుపై ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

దౌల్తాబాద్: మండలంలోని గోకఫసల్‌వాద్ గ్రామ పంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామ అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు, యువకులు మద్దూరు–దౌల్తాబాద్ ప్రధాన రహదారిపై గంటపాటు ధర్నా నిర్వహించారు. గోకఫసల్‌వాద్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి అన్ని రకాలుగా అర్హతలు, సౌకర్యాలు ఉన్నాయన్నారు. గ్రామపంచాయతీ చుట్టూ తండాలు కూడా ఉన్నాయన్నారు. గతంలో ఈ విషయమై జిల్లా అధికారులకు విన్నవించామని తెలిపారు. అలాగే గురువారం జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవిస్తామని వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మండల కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కేశవరెడ్డి, సర్పంచ్ బసమ్మ, నాయకులు రెడ్డిశ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, సతీష్, బుగ్గప్ప తదితరులున్నారు.

# పౌర హక్కులపై అవగాహన తప్పనిసరి

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డి

పెద్దేముల్: ప్రతి ఒక్కరూ పౌరు హక్కులపై అవగాహణ కల్గి ఉండాలని పెద్దేముల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్‌ఐ) రాజిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ లక్ష్మి అధ్యక్షతన పౌరహక్కులపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ మాట్లాడుతూ.. గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి అవలంబిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్నారులను ఎవ్వరూ పనిలో పెట్టుకోవద్దని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, ప్రభుత్వ హాస్టల్స్ గురించి వివరించారు. గ్రామంలో ఉన్న అందరు సమానమేనన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కాశీనాథ్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, వార్డు సభ్యులు శ్రీనివాస్, అన్నపూర్ణ, హన్మంతు పాల్గొన్నారు.

**ధర్మపూర్‌లో ..**

ధారూర్: సమాజంలో పౌర హక్కులకు భంగం కలిగించొద్దని ఎస్‌ఐ సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ధర్మాపూర్‌లో అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితుల హక్కులను కాపాడుతామన్నారు. కుల వివక్ష , అంటరానితనం నిర్మూలించాలని అన్ని కులాల వారు సోదరభావంతో కలిసిమెలిసి మెలగాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్, పంచాయతీరాజ్, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమశాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


పెద్దేముల్: అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

**ఘనంగా పౌరహక్కుల దినోత్సవం**

మర్పల్లి: సమాజంలో పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ అరుణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గుండ్లమర్పల్లిలో పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు. రెండు గ్లాసుల పద్ధతి మంచి పద్ధతి కాదన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన రంగంలో ఆర్థికంగా రాణించాలని చెప్పారు. గురుకుల పాఠశాలలను, ప్రభుత్వ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, ఎంపీటీసీ మల్లేశం, ఆర్‌ఐ దశరథ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

**పౌరహక్కులకు భంగం కలిగించొద్దు**

బొంరాస్‌పేట: రాజ్యాంగం ప్రకారం పౌరులందరికీ ఒకే విధమైన హక్కులుంటాయని రెవెన్యూ, పోలీసు అధికారులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో పాఠశాల ఆవరణలో పౌరహక్కుల దినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ శంకర్, ఆర్‌ఐ రవి మాట్లాడుతూ.. రెవెన్యూ, చట్టపరమైనా సహకారం అందుకోవాలన్నారు. భూసమస్యలు, కుల, మత, వర్గబేదాలు లేకుండా జీవించాలన్నారు.

# విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయండి

కుల్కచర్ల: బహుజన నేత సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయాలని కుల్కచర్ల మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాలె కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రాములు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో విగ్రహ ఆవిష్కరణ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 11వ తేదీన పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. జిల్లా పరిధిలోని గౌడ సంఘాల నాయకులు, బహుజన సంఘాల కార్యకర్తలు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు వెంకటయ్య, శివకుమార్, రాఘవేందర్‌గౌడ్, అంజిలయ్య, అశోక్‌కుమార్, భరత్‌కుమార్, రాములు, బాలు, నర్సింలు, వెంకట్రాములు, అంజిలయ్య, గోపాల్, రాంచంద్రయ్య పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

### పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

కుల్కచర్ల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పీఎస్‌పీఎస్ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు సమాజంపై అవగాహన కల్పించడంతో పాటు స్వచ్ఛతపై అవగాహనను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి దేవి, హరి, మైపాల్ పాల్గొన్నారు.

# అర్హులు ఓటు హక్కు పొందాలి

బొంరాస్‌పేట: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించారు. 18ఏళ్ల వయస్సు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం గ్రామస్థాయిలోనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఫారం–6, 7, 8లతో దరఖాస్తు చేసుకునేందుకు బీఎల్‌ఓలు, అంగన్‌వాడీ, ఉపాధిహామీ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు, సిబ్బంది ఓటుహక్కు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. సెప్టెంబరు19 నాటికి దరఖాస్తులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేశ్ తదితరులున్నారు.


బొంరాస్‌పేట: అవగాహన కల్పిస్తున్న అధికారులు

**విద్యార్థులకు అవగాహన**

కొడంగల్ రూరల్: ఓటరు నమోదుపై పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్‌లోని గిరిజన గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ బలరాం, ఉపాధ్యాయ సిబ్బంది 9వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు ఓటరు నమోదు విధానాన్ని వివరించారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు, తప్పొప్పులకు అవసరమయ్యే ఫాం 6, 7, 9ల గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఓటు నమోదు చేసుకోవాలి**

పెద్దేముల్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఓటరు లిస్టులో అభ్యంతరాలుంటే సరిచేసుకోవచ్చని పెద్దేముల్ తహసీల్దార్ కిషన్ అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల చైతన్యనగర్ (చెంచునగర్)లో పర్యటించి ఓటర్లకు అవగాహన కల్పించారు. తప్పు, ఒప్పులు, జనన, మరణం త్వరలో పూర్తి చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రాజిరెడ్డి ఉన్నారు.

## సంక్షిప్త వార్తలు

**• నేడు మన ఊరు– మన ఎమ్మెల్యే**

బొంరాస్‌పేట: మండల కేంద్రంలో బొంరాస్‌పేట గ్రామ సమస్యలు తెలుసుకునేందుకు గురువారం 'మన ఊరు– మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి విచ్చేయనున్నారని పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మండల కేంద్రంలో పర్యటించి సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చిస్తారని చెప్పారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని చెప్పారు.

**• బాలికలు ఉన్నత చదువులు చదవాలి**

తాండూరు రూరల్: బాలికలు చదువును మధ్యలో అపొద్దని ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగం చేయాలని తాండూరు రూరల్ సీఐ రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని జినుగుర్తి గేటు వద్ద ఉన్న గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు వాయిస్ ఆఫ్ గర్ల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..హాస్టల్‌లోని విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు. చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ విమల, ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

**• గంగారంలో కార్డన్ సెర్చ్**

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలోని గంగారంలో బుధవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 36 బైకులు, ఒక ఆటోను సీజ్ చేశారు. డీఎస్పీ నర్సింలు మాట్లాడుతూ.. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు.కార్యక్రమంలో సీఐ శీను, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**• ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

అనంతగిరి: సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని పలువురు డిమాండ్ చేశారు. బుధవారం వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నామని అన్నారు. విద్యాశాఖలో ఎంతో కీలకంగా పనిచేస్తూ విద్యా వ్యవస్థ పటిష్టానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

**• అండర్ 14, 17 జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు**

పరిగి: నియోజకవర్గంలోని పరిగి, చౌడాపూర్, కులకచర్ల, దోమ, మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులకు జోనల్ స్థాయికి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న పరిగి జోనల్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 1న అండర్ 14 బాలుర, సెప్టెంబర్ 02న అండర్ 17బాలుర క్రికెట్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**• చౌడాపూర్ మండలానికి కేజీబీవీ మంజూరు**

కుల్కచర్ల: చౌడాపూర్ మండలానికి నూతనంగా కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి కేజీబీవీ పాఠశాల ప్రారంభం కానుందని చెప్పారు. చౌడాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తూ 24 గ్రామపంచాయతీలతో కొత్త మండలంగా ప్రకటించారు. ఇప్పటివరకు ఒక్క తహసీల్దార్ కార్యాలయంతోనే కొనసాగుతున్న మండలంలో వచ్చే మండల పరిషత్ ఎన్నికల వరకు అన్ని రకాల కార్యాలయాలు, విద్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

**• అభివృద్ధిని ఓర్వలేకే ఆరోపణలు**

పూడూరు: అభివృద్ధిని చూసి ఓర్వలేక తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని చన్గోముల్ సర్పంచ్ మల్లిక అన్నారు. బుధవారం మండలంలోని చన్గోముల్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో ఎన్నడూ చేయలేని విధంగా గ్రామంలో రూ.3 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల కింద మరో రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. ప్రభుత్వం నుంచి బిల్లులు సకాలంలో రాకున్నా అప్పులు చేసి మరి అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. ప్రతిపక్ష వార్డు సభ్యులు రాజీనామాలు చేసి రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజీద్, వార్డు సభ్యులు గౌస్‌ఖాన్, ఖైసర్‌ఖాన్, నాయకులు రహీస్‌ఖాన్, రాంచంద్రారెడ్డి, ధనుంజయ్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో అంగన్‌వాడీల సేవలు కీలకం

అణు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు అన్నపూర్ణ

మర్పల్లి: అంగన్‌వాడీ వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో కీలక పాత్ర వహిస్తారని అణు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు అన్నపూర్ణ అన్నారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా మండలానికి చెందిన అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకులు లక్ష్మికి ఉత్తమ అంగన్‌వాడీ వర్కర్‌గా కలెక్టర్ నారాయన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం, అవార్డు అందుకున్నారు. బుధవారం అణు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మిని సన్మానం చే శారు. అనంతరం అన్నపూర్ణ మాట్లాడుతూ.. ప్రభు త్వం ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు వారికి ఓ టు హక్కు అందించేందుకు అంగన్‌వాడీ వర్కర్లు ఇంటింటికి తిరుగుతూ ఫారం నంబర్ – 6 పూర్తి చే సి కొత్తగా ఓటు హక్కుకు సిఫార్సు చేస్తున్నారని అన్నారు.


మర్పల్లి: లక్ష్మిని సన్మానిస్తున్న అన్నపూర్ణ, అంగన్‌వాడీ వర్కర్లు

**సమస్యలు పరిష్కరించాలని వినతి**

పరిగి: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య అన్నారు. బుధవారం సీడీపీఓ ప్రియదర్శినికి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. గత 45 సంవత్సరాలుగా ఐసీడీఎస్‌లో పనిచేస్తూ సేవలను అందిస్తున్నారన్నారు. గుర్తింపు , ఉద్యోగ భద్ర త లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇతర రాష్ట్రాలాగా అంగన్‌వాడీ ఉద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు కల్పించాలన్నారు.